




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు : 10


# ఊరురా పనుల జాతర

ఇందిరమ్మ రాజ్యంలో అన్ని గ్రామాలు అభివృద్ధి

వనపర్తి నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరీకి వినతి

# బాలికలను వేధిస్తే కఠిన చర్యలు

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం 23 జిల్లా కోర్టు ప్రాంగణంలో పోక్సో చట్టాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్ హాజరై మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని, 18 సంవత్సరాల కంటే, తక్కువ వయస్సు ఉన్న బాలికలపై అత్యాచారానికి పాల్పడితే



# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు నిర్వహించాలి

: శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

ప్రశాంతంగా,శాంతి యుతంగా వేడుకల నిర్వహణకు గణేష్ ఉత్సవ సమితి, నిర్వాహకులు సహకరించాలి

మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలి

మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు

: ఎస్.పి డి.జానకి



# బాలికలను వేధిస్తే కఠిన చర్యలు

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్



**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం 23 జిల్లా కోర్టు ప్రాంగణంలో పోక్సో చట్టాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్ హాజరై మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని, 18 సంవత్సరాల కంటే, తక్కువ వయస్సు ఉన్న బాలికలపై అత్యాచారానికి పాల్పడితే నిందితులకు కఠినమైన శిక్ష ఉంటుందన్నారు. మైనర్ బాలికలను శారీరకంగా, మానసికంగా వేధించే వాళ్లకు కఠిన శిక్షలు ఉంటాయి, ఫోక్సో చట్టం లైంగిక వేధింపుల నుంచి బాలికలకు రక్షణ కవచంగా పనిచేస్తుంది అన్నారు. ఫోక్సో చట్టం అనేది ఇతర చట్టాల కంటే చాలా శక్తివంతమైనది పోక్సో చట్టం కింద కేసు నమోదు అయితే ఆ వ్యక్తి కఠినంగా శిక్షించబడతాడని మరియు జైలు శిక్ష అనుభవిస్తాడని, కాబట్టి సమాజంలో ఫోక్సో చట్టం గురించి అందరికీ అవగాహన కల్గి ఉన్నప్పుడే మనం బాలికలపై జరిగే అత్యాచారాలను అరికట్టవచ్చున్నారు. తదనంతరం నసీం సుల్తానా, సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూలు మాట్లాడుతూ వచ్చే నెల సెప్టెంబర్ లో జరిగే నేషనల్ లోక్ అదాలత్ గురించి వివరిస్తూ లోక్ అదాలత్ లో సాధ్యమైన ఎక్కువ కేసులు సెటిల్ అయ్యే విధంగా చూడాలని అదేవిధంగా ఫోక్సో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో వెంకట్రామ్ సీనియర్ సివిల్ జడ్జ్ నాగర్ కర్నూలు, శృతి దూత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ అఫిషియల్స్ లక్ష్మణ రావు, చీఫ్ పర్సన్ శ్రీశైలం గౌడ్, సిడిపివో గిరిజ, ప్రీతి జేజేబి మెంబర్ సఖి కేంద్రం అధికారులు, భరోసా కేంద్రం అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల మైదాన స్థలాన్ని కళాశాలకు అప్పగించాలి

-ఏ.బి.వి.పి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి




**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి** ఆక్రమించిన ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకు తిరిగి అప్పగించాలని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలను వచ్చిన ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కి ఏబీవీపీ ఆద్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకు అప్పగించేలా చూడాలని,కళాశాలకు 30 మీటర్ల సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించు కోవడం జరిగిందని,మైదానం లేక విద్యార్థులు క్రీడలు ఆడటానికి ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కళాశాలకు వెళ్లే దారి మట్టి దారి కావడంతో వర్షం పడి గుంతల మయంగా మారి విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్,జిల్లాకేలో భారత్ కన్వీనర్ రమేష్ నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, కళాశాల ప్రెసిడెంట్ శివ, భరత్, నిశాంత్, మున్న, ప్రసాద్, బాలకృష్ణ, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడడం వల్ల అధిక లాభాలు



ఉమ్మడి గండీడ్ మండల ఏవో నరేందర్

పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 23:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో నానో యూరియా వాడడం వల్ల పంట అధిక దిగబడి ఉంటుంది అని ఏవో నరేందర్. పిఎసిఎస్ యూరియా వాడడం వల్ల వ్యవసాయానికి సులభతరం చేసుకోండి అని రైతులకు వారు శనివారం నాడు అన్నారు. సాధారణ యూరియా యొక్క 45 కేజీల బస్తాకి బదులుగా నానో యూరియా 500 మి లీ సరిపోతుంది అని సూచించారు. సాధారణ యూరియా ఎకరాకు రెండు బస్తాలు అవసరమైతే నానో యూరియా 500 మి లీ సరిపోతుందని మరియు నానో యూరియా పంటపై నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి పంట యొక్క అన్ని భాగాలకు అంది రైతు బంగారు కృష్ణయ్య, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు సంద్రస్ రాములు లింగాయపల్లి గ్రామానికి చెందిన యువ రైతు హనుమన్ పల్లి భాస్కర్ మరియు ఇతర రైతులు నేరుగా ముందుకు వచ్చి నానో యూరియాను కొనుగోలు చేయాలని వారు తెలిపారు

## వాహనాల దొంగతనానికి పాల్పడ్డ యువకులు

-అదుపులోకి తీసుకున్న పోలీసులు



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్లో జిల్లా కేంద్రంలో ఆటో,ద్విచక్ర వాహనాలు దొంగతనానికి తెరలేపిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు సి ఐ అశోక్ రెడ్డి తెలిపారు. శనివారం తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాట్లాడు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూలు ఎదుట జరిగిన వెహికల్ చెకింగ్ సమయంలో ఇద్దరు యువకులు వాహనాల దొంగతనానికి పాల్పడ్డారని ఈ విచారణ సూరి అనే యువకుడి వద్ద నుండి 5 వాహనాలను రికవరీ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సి ఐ అశోక్ రెడ్డి తెలిపారు. విచారణలో పాల్గొన్న ఎస్ఐ గోవర్ధన్, సిబ్బందిని సి ఐ అభినందించారు.

## ఘనంగా స్వామివారి ప్రభోత్సాహం..



**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలో రంగనాయక స్వామి ఉత్సవాల సందర్భంగా రెండో రోజు శనివారం ఉదయము స్వామివారి ప్రభో త్సాహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి విగ్రహాన్ని ప్రభోత్సాహంపై కూర్చోబెట్టి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రంగనాయక స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. భక్తుల సందడితో ఆలయ ప్రాణం అంతా కూడా కిక్కిరిసిపోయినది. ఆశ వర్కర్లు ప్రత్యేకంగా స్వామి వారికి పూజా కార్యక్రమం నిర్వహించారు.

# సీపీఎస్ విధానం రద్దు చేయాలి

-సీపీఎస్ రద్దు పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయులు వినతి పత్రాన్ని అందించారు.





**చిన్నంబావి మండలం. ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండలంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో.ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు పర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఉపాధ్యాయులుఉద్యోగులు కలిసి మండల టీపీయుస్ అధ్యక్షుడు అనుకలి శివ రాముడు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అన్నారు. ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానాన్ని ( ఓపిఎస్ ) పునరుద్ధరించి, ప్రస్తుతం అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మండల టీపీయుస్ అధ్యక్షుడు అనుకలి శివ రాముడు నాయకత్వంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలిసి చిన్నంబావి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు.
2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులపై కొత్త పెన్షన్ విధానం అమలు చేయడం తీవ్ర అన్యాయం అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. 2004 ఆగస్టు 23న విడుదలైన జీవో నం.28 ద్వారానే ఈ అన్యాయం ఆరంభమైనదని, ఎన్నో ఏళ్లుగా సమస్య కొనసాగుతోందని వారు బాధ వ్యక్తం చేశారు.టీపీయుస్ నాయకులు మాట్లాడుతూ, “గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ ఉపాధ్యాయఉద్యోగ సంఘాల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వంద రోజుల్లోపే సీపీస్ రద్దు చేస్తామని చెప్పింది. కానీ ఇప్పటివరకు ఆ హామీ నెరవేరలేదు. వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి, మాకు న్యాయం చేయాలి” అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో టీపీయుస్ జిల్లా కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, శ్రీలక్ష్మీ, శైలజా, సీనియర్ సభ్యులు శ్రీనివాసమూర్తి, అలాగే ఉపాధ్యాయులు శివలీల, షబానా, వనిత, గాయత్రి, సాయికుమారి, నరేందర్, రాఘవేంద్ర, మధు, రవి, సంజీవ్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపూర్ గ్రామంలో ఘనంగా ఆంజనేయస్వామి జాతర





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు23:**నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆంజనేయస్వామి ఆలయం దగ్గర వైభవంగా వేడుకలు జరిగాయి. ఆంజనేయస్వామి వారికి ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేక పూజలు నిర్వహించారు.ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమ్మరి మహిపాల్,సి.శ్రీనివాస్, బోయిని శ్రీను ,సి.చంద్రప్ప,వీరారెడ్డి లు అన్నాదాత కె.జములప్ప, పిల్లిలాలప్ప,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయుడు ని కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 23:** అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ని కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కలిసిన అనంతరం వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ,ప్రతి గవర్నమెంటు ఆఫీస్ నందు పిఐఓ,ఏపీఐఓ సంబంధిత ఆర్టిఏ అధికారులను నియమించాలని కోరడం జరిగింది.అదేవిధంగా అధికారులు ఉన్నట్లయితే ప్రజలకు సమాచారం పూర్తిస్థాయిలో అందుతుంది లేనిచో సమాచారం అందకపోవడం వాటిని కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్లో ఉంచడం జరుగుతుంది కావున ఇలాంటివి పునర్వృతం కాకుండా చూడాలని ఎమ్మెల్యే కి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్ కోరడం జరిగింది ముఖ్యంగా సమాచారం కోరినటువంటి అర్జీదారులకు రక్షణ కూడా కల్పించాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది,ఎమ్మెల్యే అనుకులంగా స్పందిస్తూ నేను కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా సంబంధిత అధికారులకు చేరవేర్చి మీరు కోరుకున్న విధంగా ఆర్టిఐ ఆఫీసర్లను ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పరశురాముడు,ఇన్చార్జి ఎన్,రాజశేఖర్ కేటి దొడ్డి మండలం ప్రధాన కార్యదర్శి కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,మిత్రులు దాదావలి,జావిద్,థామస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భక్తి శ్రద్ధతో ఆంజనేయ స్వామికి పూజలు..



**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గోపులాపురం గ్రామంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా శనివారము ఆంజనేయ స్వామికి భక్తుల ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. జల్ది బిందె కార్యక్రమాలు నిర్వహించి ఆ నీటితో పై వారికి స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి భజన బృందంతో స్వామివారి పల్లకి సేవపురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తుల సందడితో ఆలయము కిటకిటలాడింది.

## సిపిఎస్ అంతం.. ఓ పి ఎస్ పునరుద్ధరణ చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయులు..



**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా జ్యోతి** సిపిఎస్ అంతం ఓ పి ఎస్ పునరుద్ధరణ చేయాలని కోరుతూ శనివారము ఉపాధ్యాయ సంఘం వారు దేవరకద్ర తాహ సిల్దార్ కృష్ణయ్యకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2014 నా జారీ చేసిన జీవో నెంబర్ 28 ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి గోపాల్ తిరుపతయ్య సుశీల సుధా లక్ష్మి సురేష్ స్వప్న ఆఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన నాప రాములమ్మ శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నెంబర్, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, దేవాలయ చైర్మెన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లెల్ల ఎస్సీ సెల్ మహేందర్, మాజీ వార్డ్ నెంబర్ పాండురంగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాపమల్లయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఆంజనేయులు, శ్రీశైలం, శ్రీహరి, రమేష్, జంగయ్య, తోటపల్లి నరసింహ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన

-బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ మల్లయ్య
-నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి
-చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య
-చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ




**చిన్నంబావి మండలం. ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ ను చిన్నంబావి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్లో సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల వసతి పరిస్థితులు తెలుసుకుంన బిజెపి పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని, చదువుతో పాటు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా శుభ్రమైన వసతి, పరిసరాల పరిశు భ్రత ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రాథమిక సౌకర్యాలను విద్యార్థులకు కల్పించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు తెలియజేశారు. నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, సిబ్బంది పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని హాస్టల్ ప్రాంగణంలో ఆపరిశుభ్రత గుర్తించిన వెంటనే అధికారులను సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు స్వచ్ఛమైన వాతావరణంలో చదివితేనే నిజమైన అభ్యాసం సాధ్యమవుతుందని గుర్తు చేశారు. విద్యార్థులను ప్రోత్సహించి మంచి క్రమశిక్షణ మంచి అలవాట్లు అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మంచి ఆహారం అందిస్తున్నారా లేదా నాణ్యమైన కూరగాయలు పండ్లు గుడ్లు పాలు ఇస్తున్నారా లేదా, అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో మంచి స్థాయి సాధించవచ్చని ప్రోత్సహించారు. వారిలో ఉన్న ప్రతిభను పెంపొందించేందుకు తగిన వనరులు అందించడం అవసరమేనని పేర్కొన్నారు. హాస్టల్ పూర్తిగా పరిశీలించిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలన చేసి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చేయాలని, పిచ్చి మొక్కలను చెత్తచెదారని తక్షణమే తొలగించాలని వీటివల్ల విద్యార్థులు దోమలకాటుకు గురై అనారోగ్యం పాలు అవుతారని, కాంపౌండ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేసి పరిశుభ్రంగా ఉంచే విధంగా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కరెంటు ట్రాన్స్ఫారం కాంపౌండ్ లోపల ఉంటే ప్రమాదం జరిగే సూచనలు ఉన్నాయి కాబట్టి ట్రాన్స్ఫారం కాంపౌండ్ బయట ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారెడ్డి, చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పని విషయంలో నిర్లక్ష్యం చేయవద్దు..



డి ఆర్ డి ఓ నరసింహులు..




**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా జ్యోతి** ఉపాధి హామీ పథకం పని విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ గాని టెక్నికల్ అసిస్టెంట్ గాని నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా డి ఆర్ డి ఓ నరసింహులు కోరారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జనవరి ఒకటి నాలుగు 2024 నుంచి 31 3 2025 వరకు సంబంధించి ఉపాధి హామీ పనులపై 14వ విడత సామాజిక తనిఖీ సమావేశం ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా దేవరకద్ర మండలంలో 31 గ్రామపంచాయతీలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మొత్తం తొమ్మిది కోట్ల 92 లక్షల 33 వేల 152 రూపాయలు గాను అందులో ఏడు కోట్ల పైనే గ్రామాలలో ఉపాధి పనులు జరిగినట్లు అధికారులు తెలిపారు. కొన్ని గ్రామాలలో ఉపాధి పనులు సక్రమంగా జరగకుండానే మాస్టర్లో జరిగినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు రాయడం పట్ల అధికారులు కాస్త ఆగ్రహం వ్యక్తం చేశారు. మరికొన్ని గ్రామంలో మాత్రం ఉపాధి కూలీలు పనికిరాకుండానే పనికి వచ్చినట్లు హాజరు పట్టికలో సంతకాలు చేయడంతో అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ లపై ఇలా చేస్తే ఎలాగాని వారిని ప్రశ్నించారు. ఇంక ముందు అలా జరగకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనుల విషయంలో ఎవరు కూడా నిర్లక్ష్యం చేయరాదని తప్పు సరిగా కూలి పని చేసే వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మొత్తంమీద ఉపాధి హామీ పథకం పనులు దేవరకద్ర మండలంలో తు తు మంత్రంగా జరిగినట్లు తెలిసింది. ఈ సమావేశంలో అడిషనల్ డి ఆర్ డి ఓ అధికారిని ముషహిద బేగం, సంతోష్ కుమార్, డి విఓ ప్రేమలత, ఏ విఓ శృతి, ఏపిడి మంజుల, అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్ళికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి,ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన మహేశ్వరి పెళ్లికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు. తల్లితండ్రులు లేని నిరుపేద ఆడబిడ్డ మహేశ్వరి వివాహం సందర్భంగా అమ్మాయి కుటుంబ పరిస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తనవంతు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా అమ్మాయి కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గణేష్, శేఖర్, శ్రీను, యూన్నీ, గంగా తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాల



ఎస్ ఐ కె.రవి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 23:** అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం పోలీస్ స్టేషన్లో శనివారం పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఇటిక్యాల ఎస్ ఐ కె.రవి ఆధ్వర్యంలో ఇటిక్యాల మండల కేంద్రంలోని కుల మతాలకు అతీతంగా వివిధ మతాల పెద్దమనుషులను పిలిచి పీస్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్ ఐ మాట్లాడుతూ, రాబోయే గణేష్ ఉత్సవాలు మరియు మీలావుద్దీన్ నబి, పండగలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులమతాలకు సంబంధించిన మత పెద్దలు,ఏ ఎస్ సుధాకర్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు...

**కల్వకుర్తి, ఆగస్టు 23( ప్రజా జ్యోతి):** మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు పేర్కొన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు కాలనీలో కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీలోని ప్రజలు మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కులమతాలకు అతీతంగా వినాయక చవితి పండుగను సామరస్యంగా ప్రశాంత వాతావరణంలో అందరు కలిసికట్టుగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు రమేష్,14వ వార్డు కాలనీవాసులు భగవంతచారి, విష్ణువర్ధన్ చారి,జీవబ్రహ్మం, లక్ష్మమ్మ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు...

**సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కేశవులుగౌడ్...**

**కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళి..**



**కల్వకుర్తి ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** మాజీ పార్లమెంట్ సభ్యుడు, సీపీఐ పార్టీ జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సీపీఐ పార్టీకి తీరని లోటని సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కేశవులుగౌడ్,లు అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో విప్లవోద్యమ నాయకుడు,నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యుడు సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సీపీఐ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య,కేశవులుగౌడ్, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి జీవితాంతం ప్రజల హక్కులతో పాటు కార్మిక,రైతు, కూలీల కోసం నిరంతర పోరాటం చేశారని గుర్తు చేశారు. కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి సాధారణ కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యను పూర్తి చేసి కమ్యూనిస్టు సిద్ధాంతాలపై విశ్వాసం పెంచుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు.నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రజలతో మమేకమై వారి సంక్షేమ అభివృద్ధి కోసం శ్రమించారని పేర్కొన్నారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చూపిన మార్గంలో నేడు యువత,పార్టీ కార్యకర్తలు నడవాలని కులం,మతం అనే భేదాలు లేని సమాన హక్కుల సమాజం కోసం కలలు కన్నారని కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కలలను నిజం చేయడం అందరి బాధ్యత వారు పేర్కొన్నారు.ప్రజల హక్కుల కోసం, ఆర్థిక, సామాజిక సమానత్వం సాధన కోసం పోరాడుతూనే ప్రతిఒక్కరు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకథనం మార్గదర్శకంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా నాయకులు శంకర్ గౌడ్, రవీందర్, పులిజాల పరశురాములు,నాయకులు దార దాసు,మస్క బిక్షం,శేఖర్, మస్తాన్,రవి,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కి వినతి పత్రం అందజేసిన రాజేంద్రప్రసాద్ యాదవ్



**పెబ్బేరు ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి)**బీరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణానికి స్థలం ఉన్నందున నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా వనపర్తి జిల్లా కేంద్రం నుండి కొల్లాపూర్ ప్రాంతానికి, కొల్లాపూర్ కేంద్రం నుండి హైదరాబాద్ మరియు కర్నూల్ ప్రాంతాలకు శ్రీరంగాపూర్ మండల కేంద్రం గుండా బస్సు సౌకర్యం లను ఏర్పాటు చేసి, రెగ్యులర్ గా కొనసాగించాలి అని కోరడం జరిగింది. పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ఉంది కానీ వారానికి రెండు రోజులు మాత్రమే ఆఫీస్ పని చేస్తుంది కావునా పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకురావాలని కోరడం జరిగింది. రాజేంద్రప్రసాద్ యాదవ్ పశు సంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారిని కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పూర్తి స్థాయిలో పశు వైద్య కళాశాల నిర్మాణం కొరకై స్థలం ఉన్నందున నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలి అని కోరడం జరిగింది. శ్రీరంగాపూర్ మండలంలో భీమా ఎత్తిపోతుల పథకం కు సంబంధించి రిజర్వయర్ ఆధారంగా చేసుకొని అక్కడ పెద్ద ఎత్తున మత్స్య కారులు ఉన్నందున చేపల మార్కెట్ నిర్వహణ కొరకు మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ తో పాటు, చేపల మార్కెట్ ను నిర్మించడం కొరకు 50 లక్షలు నిధులు మంజూరు చేయాలి అని కోరడం జరిగింది దేవాదాయ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ గారిని కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో కొలువైన శ్రీ రంగనాయకస్వామి దేవస్థానం ను సందర్శించి, దేవాలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలి అని కోరడం జరిగింది. వారు దేవాలయం దర్శనానికి వస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. మంత్రులు మరియు ఉన్నత అధికారులు పై సమస్యల పైన సానుకూలంగా స్పందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, ఆనంద్ సాగర్, కురుమయ్య, అయ్యవారిపల్లి కురుమూర్తి, ఆనంద్ ఇమ్రాన్, దీసేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు..



**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజా జ్యోతి** సిపిఐ అగ్ర నాయకులు నల్గొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి పార్టీకి తీరని లోటు జరిగిందని ఎస్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు భార్గవి, నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. శనివారము దేవరకద్ర మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే చిన్నచింతకుంట మండల కేంద్రంలో కూడా సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమలేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన నేర్పిన మాటల్లోనే ప్రతి ఒక్కరం కూడా ముందుకు నడవాలని వారు కోరారు. సిపిఐ అగ్ర నాయకులు, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి, మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని వారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి, తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారు అని వారు తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవి అని వారు చెప్పారు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దం. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకం అని వారు అన్నారు. ఆయన కుటుంబానికి, మిత్రులకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.

## మొక్కలతోనే జీవకోటికి ప్రాణవాయువు

**నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి**

**మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్...**



**కల్వకుర్తి, ఆగస్టు 23( ప్రజా జ్యోతి):** మొక్కలతోనే జీవకోటికి ప్రాణవాయువు అనిమాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ అన్నారు.శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 17వ వార్డు కాలనీవాసులకు మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్,లు పూల మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలతోనే జీవకోటికి ప్రాణాయువు లభిస్తుందని అన్నారు.విధిగా ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆరీఫ్, వార్డు అధికారిని శోభా,ఆర్పీ అలివేలతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పేరుట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 23:**అలంపూర్ నియోజకవర్గం మనోవపాడు మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో సిపిఎస్ అంతం ఉద్యోగుల గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని స్థానిక ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. వీరితోపాటు తహసిల్దార్ కార్యాలయంలో, జడ్.పి.హెచ్.ఎస్ మనోవపాడు, జల్లాపురం,చెన్నిపాడు ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. టీఎస్ సిపిఎస్ ఈ యు గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద అందాలపాడు ప్రధానోపాధ్యాయుడు పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయాలని జీవో నెంబర్ 28 ను వెంటనే రద్దుచేసి దాదాపు రెండు లక్షల 50 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేయాలని శనివారం డిమాండ్ చేశారు.2003 డీఎస్సీ అభ్యర్థులు ఈ సంవత్సరం రిటైర్డ్ కొంతమంది అయ్యారని, వారికి పెన్షన్ కేవలం రూ 4000 నుండి రూ 6000 వరకు మాత్రమే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కావున ఈ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, నరేందర్ రెడ్డి, సరళమ్మ ,జయమ్మ, శ్రీధర్ రెడ్డి, నిరంజన్, ప్రవీణ్, నాగరాజు, శంకర్, అరుణ, మహేష్, మేరీ,ఓబులమ్మ, సుబ్రహ్మణ్యేశ్వర్ రెడ్డి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు నిర్వహించాలి

: శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

ప్రశాంతంగా,శాంతి యుతంగా వేడుకల నిర్వహణకు గణేష్ ఉత్సవ సమితి, నిర్వాహకులు సహకరించాలి

మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలి

మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు

: ఎస్.పి డి.జానకి




**మహబూబ్ నగర్ ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** శాంతియుత, ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. వినాయక చతుర్థి, గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని (కలెక్టరేట్) కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్. పి. దరావత్ జానకి అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ ఉత్సవ కమిటీ, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్ర నిర్వహించే వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. ఈ నెల 27 న వినాయక చతుర్థి,సెప్టెంబర్ 5 న నిమజ్జన వేడుకలు, నెలవంక ను అనుసరించి సెప్టెంబరు 5 లేదా 6 వ తేదీన నిర్వహించే మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆర్.డి.ఓ, డి.ఎస్.పి లతో కూడిన అధికారుల కమిటీ పర్యవేక్షణ చేయనున్నట్టు తెలిపారు. నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పంచాయతీ లు, నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ బి అధికారులు క్రేన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తడి, పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం రోజున గణేష్ విగ్రహాలు రవాణా కొరకు నిమజ్జన ప్రాంతాలకు వాహనాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్ లు మూసివేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదం సంఘటనలు జరిగితే ముందు జాగ్రత్యగా అగ్నిమాపక వాహనం తో సిద్ధంగా ఉండాలని సూచించారు.నిమజ్జన ప్రాంతాల వద్ద మత్స్య శాఖ గజ ఈత గాళ్ళ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్.పి. డి.జానకి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే పవర్ వైర్లు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు, ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను ఎం.సి.పి ని అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను వినియోగించవద్దని తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతాల వద్ద ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి మట్టి విగ్రహాల వాడకంపై రూపొందించిన గోడ ప్రతిని కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, అదనపు ఎస్.పి.రత్నం, డి.పి.ఓ.పార్ధ సారథి, ఆర్.డి.ఓ నవీన్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి వి.హెచ్.పి అధ్యక్షులు మధ్య యాదిరెడ్డి, ఏం.ఐ.ఎం.అధ్యక్షులు ఎం. ఏ.హాది, మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దేవాలయాల్లో శ్రావణ శనివార పూజలు

దేవాలయాల వద్ద సప్తంగా అన్నదానాలు



**నర్వ ఆగస్టు23(ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శ్రావణమాస చివరి శనివారం ముగింపు సందర్భంగా హిందూ బంధువులంతా హిందూ దేవాలయాలను, ఏటి నీటితో దేవాలయ విగ్రహాలను శుభ్రపరచి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, నరువలోనే వెంకటేశ్వర దేవాలయం రామాలయం శివాలయం, దేవాలయాల వద్ద సప్తంగా అన్నదాన కార్యక్రమంనిర్వహించారు సాయంత్రం పల్లకు సేవ కార్యక్రమం పురవీధుల గుండా జరిపారు, రాత్రి వేళలో దేవాలయాల్లో భజన కార్యక్రమాలను జరిపారు, ఇదే విధంగా మండలంలో లంకాల ఉందే కోడు, పాతర్ చెడు, రాయికోడు,కలువల, పెద్ద కడుమూరు జక్కన పల్లె, రాంపురం గ్రామాలలో నీ దేవాలయాలలో ఆ గ్రామాల హిందూ బంధువులందరూ, భక్తుశ్రద్ధలతో శ్రావణ మాస పూజలు ముగించారు

## ఎర్ర సూర్యుడికి లాల్ సలాం విప్లవ జేజేలు

-సురవరం మరణం ఉద్యమానికి తీరని లోటు

-కొమ్ము భరత్



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి** పేదల పెన్నిధి శ్రామిక వర్గాల ప్రతినిధి భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం వామపక్ష ఉద్యమానికి,ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్ అన్నారు.శనివారం కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణానికి సంతాపంగా తాడూరు మండల కేంద్రంలో ఆయన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించి.ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ దేశంలోని వామపక్ష ఉద్యమానికి ఆయన మరణం తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా,ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా,రెండు పర్యాయాలు నల్లగొండ ఎంపీగా ఆయన పని చేశారని,ఆయన పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు 2005లో ఉపాధి హామీ చట్టం తీసుకురావడంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని,అలాగే సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల సంరక్షణ చట్టం వీటన్నిటిని తీసుకురావడంలో అత్యంత ప్రధాన పాత్ర సురవరం పోషించారని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే నడుస్తున్న రాజకీయాలలో ఆయన విపక్ష పార్టీలలో ఐక్యత తీసుకోవడంలో, వామవక్ష పార్టీల ఐక్యత కోసం అనేక రకాల విశేషమైన కృషి చేశారని ఆ మహా నేత ఆశయం సాధన కోసం కమ్యూనిస్టు శ్రేణులు అభిమానులు ,ప్రజాతంత్ర వాదులు, ప్రజలు, యువకులు,విద్యార్థులు అన్ని వర్గాల వారు పూనుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి కుబుద్దీన్,సిపిఐ నాయకులు రాము, ఎల్లయ్య, కొమ్ము బంగారయ్య,రాచూరి రాముడు,శివయ్య, శ్రీశైలం, జక్కయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

# కులమతాలకతీతంగా తమ పండుగలు జరుపుకోవాలి:

**డీజే సౌండ్ బాక్సులకు అనుమతులు లేవు**

**నర్వ ఎస్సై పబ్బతి రమేష్**



**నర్వఆగస్టు23(ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్. గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, శనివారం రామాలయం దేవాలయం వద్ద నర్వ ఎస్సై పబ్బతి రమేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబి పండుగల సందర్భంగా అన్ని మతస్తుల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్గనైజర్లు ప్రజాప్రతినిధులు, మండల అధికారులతో శాంతి సమావేశం నిర్వహించి ప్రజలంతా ఉత్సవాలు శాంతియుతంగా, పరస్పర గౌరవంతో తమ పండుగలు జరుపుకోవాలని నర్వ ఎస్సై పబ్బతి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే పండుగలను ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలు శాంతియుత వాతావరణంగా జరుపుకోవాలని ఉత్సవాల ర్యాలీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా జరగాలని అందుకు కావలసిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. డిజె సౌండ్ సిస్టమ్స్ అధిక శబ్దం చేసే పరికరాలకు అనుమతి లేదని వివరించారు. ర్యాలీలు ఊరేగింపులు నిర్ణయిత సమయాల్లో మాత్రమే నిర్వహించాలని తెలిపారు రెండు మతాల ఉత్సవాలు ఒకేసారి జరుగుతున్న సందర్భంలో పరస్పర సహనంతో వ్యవహరించాలని సూచించారు. పండగల సమయంలో యువకులు సంయమానం పాటించాలని, పెద్దలు యువకులకు దిశ నిర్దేశం చేస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. సోషల్ మీడియాలో అపార్ధాలు కలిగించే పోస్టులు పెట్టరాదని తెలిపారు. ప్రజలందరూ చట్టాలు, నియమాలను పాటించి ఉత్సవాలను ఆహ్లాదంగా శాంతియుతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే యాంకి చెరువును మండల అధికారులందరూ పరిశీలించి అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై చర్చించి ముఖ్యంగా చెరువు వద్ద క్లీనింగ్, లైటింగ్, బ్యారికెట్స్ తదితర అవసరమైన చర్యలు ముందస్తు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో, శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు, హిందూ ముస్లిం మత పెద్దలు, ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు. .

# యూరియా సరఫరాపై మాజీ మంత్రి డ్రామాను ప్రజలు ఎవరు నమ్మరు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు**

**మారేపల్లి సురేందర్ రెడ్డి**




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 23:** యూరియాపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన డ్రామాను ప్రజలు ఎవరు నమ్మరని కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. రైతులకు యూరియాను సకాలంలో అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని ఈ విషయంలో గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్ కు తెలియదా అని ప్రశ్నించారు. దేశంలో యూరియాకు సంబంధించిన ఉత్పత్తి ఫ్యాక్టరీలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయన్నారు. రిక్షా కార్మికుడు కళ్లు తిరిగి ఫిట్స్ వచ్చి కిందపడిపోతే దానిని మాజీ మంత్రి రాజకీయం చేయడం తగదన్నారు. రిక్షా కార్మికుడిని రైతుగా చిత్రీకరించడం సరికాదన్నారు. మాజీ మంత్రి అవినీతి పుట్టను, బీజేపీలో రంగ ప్రవేశం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేయడంతో అక్కడి వారు అతడు పార్టీలోకి వస్తే తీవ్ర ఇబ్బందులకు గురి అవుతామని చెప్పడంతో ఆపడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ లో మాజీ మంత్రిని నమ్ముకొని ఎవరు ఉండకూడదని, వాస్తవాలను తెలుసుకొని బయటకు రావాలని కోరారు. అందరం కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రతి విషయంలో పారదర్శకంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యూరియా సరఫరాపై మాజీ మంత్రి చేసిన డ్రామాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాసిన రోజులు మరిచిపోయావా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏకకాలంలో రుణమాఫీ చేసి దేశంలోనే చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మట్టు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం కస్తూరిబా పాఠశాలలో 9 మంది విద్యార్థులపై ఎలుకల దాడి

**కరీంనగర్ :** నెల క్రితం సైదాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల పై ఎలుకల దాడి ఘటన మరవక ముందే శంకరపట్నం కస్తూర్బా బాలికల విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థులపై ఎలుకలు దాడి చేసి గాయపర్చడం కలకలం సృష్టిస్తుంది.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం లో విద్యార్థినుల పై ఎలుకలు దాడి చేశాయి. ఒకే సారి తొమ్మిది మంది విద్యార్థినుల పై దాడి చేసి గాయపర్చాయి. దీంతో భయాందోళాలకు గురైన విద్యార్థినులు సంబంధిత ప్రిన్సిపాల్ కు సమాచారం అందించడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలిసి స్థానిక ఏంఈఓ కస్తూర్బా బాలికల విద్యాలయానికి చేరుకొని విచారణ చేశారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థుల పై ఎలుకలు దాడి చేసిన మాట వాస్తవమేనని వారికి చికిత్స అందించామని తెలిపారు. ఎలుకలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామన్నారు. అయితే కస్తూర్బా పాఠశాల నుండి తొమ్మిది మంది విద్యార్థినులు ఎలుకలు కరిచాయని వచ్చారని వారికి చికిత్స అందించామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## శనేశ్వర స్వామికి శ్రావణ అమావాస్య అభిషేక పూజలు

-పరమశివునికి మహాన్యాస రుద్రాభిషేకా



**నాగర్ కర్నూల్: 23 ఆగస్ట్ ప్రజా జ్యోతి** శ్రీ విశ్వవసు సంవత్సరం శ్రావణ మాసం కృష్ణ పక్షం శనివారం అమావాస్య నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి తిల తైల అభిషేక,అర్చన, తదియ ప్రత్యేక పూజలు,అభిషేకాలు,శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శ్రావణ అమావాస్య ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శ్రావణ మాసంలో భక్తితో స్వామివారిని కొలచడం ఎంతో విశేష ఫలితమని ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించినా విశేష ఫలితం ఉంటుందన్నారు.గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మసూత్రంగల పరమశివునికి సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేసి గణపతి,నందీశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు నిర్వహించిన అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి,పుల్లయ్య,వీర శేఖర్,శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన శ్రావణమాసం.. భక్తితోభజన కార్యక్రమం..




**దేవరకద్ర ఆగస్టు 23 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం మూగింపు సందర్భంగా ఆంజనేయ స్వామికి అర్చకులు సంజీవ చారి భక్తితో అభిషేకాలు నిర్వహించి తమలపాకులు పూలతో అలంకరణ చేశారు. భక్తులు కూడా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసచారి, భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరురా పనుల జాతర

- ఇందిరమ్మ రాజ్యంలో అన్ని గ్రామాలు అభివృద్ధి
- వనపర్తి నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరీకి వినతి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో నేడు పనుల జాతర కార్యక్రమం కొనసాగుతుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి, వనపర్తి, శ్రీరంగాపురం మండలాల్లో పర్యటించిన ఆయన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించి, అంగన్వాడి నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా పెద్దమందడి మండల బుగ్గపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. నేడు తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి వాటి పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామపంచాయతీ భవనాలను ఏర్పాటు చేయించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని అడ్డాకల్ మండల పరిధిలో బలిజిపల్లి, కన్మనూర్, చిన్న మునగాళ్ చేడు, పెద్ద మునగాలచేడ్, మూసాపేట్ మండలంలోని మహమ్మద్దుసేన్ పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్నారని ఈ క్రమంలోనే వనపర్తి నియోజకవర్గానికి అదనంగా మరో 3500 ఇండ్లు అదనంగా కావాలని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం స్కూల్ తాండలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అమ్మపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. వనపర్తి



మండలం పెద్దగూడెం గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పెద్దగూడెం తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నాచహళ్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. శ్రీరంగాపురం మండలం నాగసాని పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటిని నిర్మించు కొన్న గొల్లవాల గోవిందమ్మ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులిద్దరికీ నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని కురుమూర్తి మాట్లాడుతూ సొంత ఇంటిని నిర్మించుకోవాలని ఏళ్ల తెరపడి ఎదురుచూసిన నిర్మించుకోలేకపోయామని నేడు ఇందిరమ్మ రాజ్యంలో మా సొంత ఇంటి కల నెరవేరిందని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ్యులు మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండలం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, నాయకులు సాయి చరణ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, గట్టు యాదవ్, గోపాల్ నాయక్, ఆంజనేయులు, నాయక్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, వాల్య నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీహరి రాజు, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, యుగేందర్ రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ టెండర్లలో అరెకటికలకు ప్రభుత్వం 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించిన అరెకటిక అభివృద్ధి సంఘం ప్రతినిధులు

**హైదరాబాద్ :** మటన్ వృత్తి- సారా వృత్తి జన్మత: ఐన అరెకటికలకు ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని అరెకటిక అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సచివాలయం లో సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అద్యక్షులు భూంపల్లి అశోక్ దాదా, ఉపాధ్యక్షులు జి రమేష్, కె.వెంకటేశ్వర్ , ఎం నాగ శేషు జాయింట్ సెక్రెటరీ జె.శ్రీనివాస్, ట్రెజరర్ కేడి దినేష్, కేడి గోపాల్ జి, మొదలగు వారితో కలిసి మాట్లాడారు. మాదే అయినా మాకు గత ప్రభుత్వం 2021 సం.లో నూతన ఎక్సైజ్ పాలసీలో సైతం అన్యాయం చేసింది. అప్పటి ఎక్సైజ్శాఖామంత్రి గౌడ్లకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% ఏ మాత్రం సంబంధంలేని వీరికి కట్టబెట్టింది. మాకు న్యాయం చేయండని అనేక ఉద్యమాలు చేసినా, మెమోరాండాలు ఇచ్చినా మా అరె కటికలకు న్యాయం జరుగలేదు. ఏ ఒక్కటి ఇవ్వలేదు.మా సుటన్ వృత్తిపై 9 మేకల మండీలపై ప్రతియేటా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. యాభైకి పైగా ఉన్న అంగళ్ళపై కోట్లాది రూ.ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వ ఖజానాకు ప్రత్యక్షంగా పరోక్షంగా మా కులవృత్తి ఆర్థిక వనరులుగా ఉపయోగపడుతుంది. అయినా ఈ 79 సం.రాల కాలంలో మా కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏ ప్రభుత్వం ఇవ్వలేదు. మమ్మల్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.మా అరెకటికలకు ప్రభుత్వం వెంటనే రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని,.(3) ప్రభుత్వం బిసి-డి నుండి బిసి ఎ హోదా కల్పిస్తూ జి.ఓ. తేవాలని,.(4) ప్రభుత్వం రాష్ట్రంలోని మేకల మండిలను ఆధునికరించి అరెకటికలకు అప్పగించాలని,.(5) ఇంటిగ్రేటెడ్ మటన్ మార్కెట్లలో అరెకటికలకు పూర్తి హక్కు కల్పిస్తూ జీవో తేవాలని,.(6) మేకలు తేవడానికిపోయి వస్తున్న ఆరె కటికలకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ రూ.25 లక్షలు వర్తింపచేస్తూ ప్రత్యేక జిఓ తీసుకురావాలని డిమాండ్ చేసారు..

## సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

టీఎస్ సిపి ఎస్ ఈ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యం.చంద్రకాంత్.




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 23:** సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా టీఎస్ సీపీ ఎస్సీ యూ ప్రధాన కార్యదర్శి కేయం చంద్రకాంత్ అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ పిలుపు మేరకు గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం.28 కి వ్యతిరేకంగా ఆగస్టు 23 ను బ్లాక్ డే గా పరిగణిస్తూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ముందు జిల్లా పరిషత్ కార్యాలయం. జిల్లా నీటి పారుదల కార్యాలయం. కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి జీవో నం.28 ప్రతులను పత్రమును దగ్ధం చేసి ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే సువర్ణావకాశాన్ని కాలరాస్తూ గత ప్రభుత్వం నిరంకుశ ధోరణితో జి.ఓ.నం.28 పి ఎఫ్ ఆర్ డిఎతో తెలంగాణ రాష్ట్రం అగ్రిమెంట్ చేసుకొని సిపీఎస్ ఉద్యోగుల జీవితాలను చీకటిమయం చేస్తున్నారని వారు అన్నారు ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట యమపాశంగా మారిన సిపియస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు ప్రభుత్వం పెట్టే భిక్ష కాదు అని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేసి పాత పెన్షన్ విధానాన్ని సాధించేదాక ఉద్యమాని కొనసాగిస్తామని వారు తెలిపారు. అంతరం జిల్లా కలెక్టర్ కి జీవో నం 28 ను రద్దు చేసే విధంగా ప్రభుత్వానికి ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షను తెలియచేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి. టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్. జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి. మల్లేష్. ఇనాయత్. కృష్ణారెడ్డి. రామానాయుడు వెంకటేష్. మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు బాల్ రాజ్. గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య. మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయ్.అడ్డకల్ మండల అధ్యక్షులు భాస్కర్. పీఆర్ఎంఈఏ అధ్యక్షులు శ్రీనివాస రావు. కుర్మయ్య. శాంసన్. ప్రియాంక. నీలిమ. ఖురేషి. శ్రీనివాస్. అశోక్. సయ్యద్. శేఖర్. శ్రీనివాస్ రెడ్డి. తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.